చేతకాని వాడని
తననం పరిహాసం
చేస్తున్న
ఈ సంఘానికి
అతను చెప్పిన
సమాధానం?

వి.వి.యస్.మూర్తి కథ

# ఆహుతి

దీపాలు పెట్టేవేళ.

అంతవరకూ కిరసనాయిలు విషయం గుర్తురానందుకు తన్ను తిట్టుకునీ, శాంతను సణుక్కునీ సీసా తీసుకుని పాంకలాడబ్బులు పుట్టించడానికి, పుల్లమ్మ బయలుదేరిన పావుగంటకు చక్రం తలుపుతోసుకుని పెరట్లోకి వచ్చాడు. వస్తూనే అరుగుమీదున్న మంచాన్ని ఒకచేత్తో బరబరాయీడ్చి, వట్టివాకిట్లో ఎత్తి కుదేసాడు. అతడు కూర్చున్న వేగానికి అంతంత మాత్రంగా ఉన్న నులకకాస్తా ఫట్ ఫట్ మని మరికొన్ని చోట్ల తెగింది. మంచానికి అడ్డంగా పడుకుని కాళ్ళని నేలమీదకు వదిలి తల క్రింద రెండుచేతులు పెట్టుకున్నాడు. అంతలోనే ఆ చేతులు నులకలోకి మార్చి వేళ్ళతో నేలను పొడవటం మొదలెట్టాడు.

మసక చీకటితో వాకిలితలుపు తెరుచుకుంది. యీమారు లోపల కాలు పెట్టిన శంకర్రావు చీకట్లోకి చూస్తూ, "ఎవర్రా! కుర్రాకుంపటా దీపం తగలెయ్య లేదా....?" అంటూ పెద్ద గొంతుతో అన్నాడు. ఏ జవాబూ రాకపోయేసరికి పూనకం వచ్చినట్టు ఊగిపోతూ నాలుగు అంగలు వేసాడు. అయిదో అంగలో వట్టివాకిట్లోని మంచం మోకాలుమీద నాటింది.

"అమ్మో!" అంటూ మోకాలు పట్టుకు కూలబడ్డాడు. మంచంమీద ఎవరో ఉన్నట్టు తెలుస్తోంది. ఏ మాటా రాకపోయేసరికి-"ఎవరువారు?"

చక్రం నోరు మెదపలేదు. కదల్లేదు. వేళ్ళతో పొడవటం మానలేదు. "శంక



్రావుకి అర్థమయిపోయింది. చక్రం! చక్రం!”

జవాబు రాకపోయేసరికి ఉన్నకాస్తంత అనుమానమూ తొలగిపోయింది.

“బెల్లంకొట్టిన రాయిలా పలకవేంరా గాడిదకొడకా.”

ఆ గొంతుకకి శాంత లోపలనుంచి పరుగెత్తుకు వచ్చింది.

“ఏంటయింది తాతయ్యా!”

“దీపాలుపెట్టి చావలేదేవే, జ్యేష్ఠాదేవీ!” అంటూ మొదలెట్టాడు. జవాబు వినలేదు. ఏ వెధవతో కులుకుతున్నా వన్నాడు కూడా. మీ అక్కలాగే పోలేక పోయావుటే, అనీ అన్నాడు ఆ ముసలి ముండ ఎక్కడ చచ్చిందన్నాడు.

శాంత ఏ మాటకీ నోరు మెదపలేదు.

తిట్టితిట్టి-“యీ మంచం మీనున్నది ఆ దరిద్రుడేనా?”

ఆమె ముందుకువచ్చి- “[illegible]! వాడే! ఏనా తమ్ముడూ [illegible]

పోతేనూ, మామ్మమాదే పట్టుకూర్చు న్నావూ!" భుజంమీద చెయ్యివేసి కుది పించి. 'హుఁ' అంటూ విదిలించాడు చక్రం.

దాంతో శంకర్రావు మళ్ళీ రెచ్చి పోయాడు. వణికిపోతూ.

"పొలంకు వెళ్ళేదేంగా పనికిమాలిన ....కొడకా!"

చక్రం పలకలేదు.

"పేద్దపొద్దుటే ఆ పోసయ్య-రాత్రి మీ పెద్దం గారేదండి పంతులుగారూ – అంటాడు ఏం చెప్పమంటావురా ఛండాలుడా!"

చేతిమీద తప్పుగా దొరికిన పెంకా ముక్కను లాగి బలంగా ఆకాశంలోకి విసిరాడు చక్రం వెళ్ళినంతా పైకి వెళ్ళి తిరిగివచ్చి యింటి కప్పుమీదపడి శబ్దం చేసుకుంటూ దొర్లి కిందపడింది.

ఉన్న ఓపికంతా కూడేసుకుని-అమ్మో ఆలీ-అంటూ తిట్టుతూనే ఉన్నాడు శంకర్రావు. చక్రం అప్రయోజకత్వాన్ని దుమ్మెత్తిపోస్తూనే ఉన్నాడు.

* * *

శంకర్రావు తిట్లు యీ నాటివి కావు.

ముగ్గురు ఆడపిల్లల తర్వాత పుట్టిన చక్రం జాతకాన్ని గంటకుపైగా పరిశీలించి కళ్ళుమూసి పెదాలువిరిచి ఏమీ చెప్పకుండా ఉండిపోయాడు లక్ష్మీనారాయణశాస్త్రి ఎంతోబలవంతంగా తండ్రి గండం-అన్న ముక్క అని ఊరుకున్నాడు గుండెలు చిక్కబట్టుకుని యింటికిచేరిన శంకర్రావుకి ఆ రోజుల పసిగుడ్డు తన ఒక్కగానొక్క కొడుకునీ కుటుంబానికి వచ్చిన విష పురుగులాగా మింగడానికి పుట్టిన కొండత చిలువలాగా కనిపించాడు. తను విన్న విషయాన్ని తనలోనే దాచేసుకున్నాడు. పొంగు మీదున్న ఏట్లో కాలు పెట్టొద్దనీ, చీకటిలో తిరగవద్దనీ, దుడుకుగిత్తలబండి ఎక్క వద్దనీ చెప్పి ఒట్టు వేయించుకున్నాడు కొడుకు చేత. యిరవయ్యేకటో రోజు శాంతి. శారసాలా ఏర్పాటుచేసుకుని పదిమందినీ పిలుచుకుని కలివిడిగా ఉన్న సమయంలో పొలంనుంచి రావాల్సిన కొడుక్కి బదులు అతనిశవమే వచ్చింది. బరువుమీదున్న గూడ తెగిపోయి ఏతాం తోడుతున్న మనిషికి తగలరాని చోటులో దెబ్బతగిలి అప్పటికప్పుడే ప్రాణం పోయింది.

ఆనాడు మొదలయాయి చక్రానికి తిట్లు

దాంతో శంకర్రావుకి మతి చెడింది. ఆ పసిగుడ్డును అతనికంట బడకుండా కాపాడటానికి ఆరోజు గ్రామా గ్రామం యావత్తూ ఒక్కటవాల్సి వచ్చింది. కొన్నాళ్ళు ఊళ్ళుబట్టి తిరిగాడు అతనేమంత స్థితిమంతుడుకాడు. ఉన్న కొద్దిపాటి భూమీ ఆ రోజుల్లోనే సరయిన దిక్కులేక హారతి కర్పూరమయి పోయింది. చచ్చిపోయిన వియ్యంకుడి పేరుతో తిట్టేవాడు శంకర్రావు చివరికి ఆ పేరే స్థిరపడిపోయింది.

కంటబడితే చాలు చేతికి ఏది దొరికితే దానితో చక్రాన్ని కొట్టేవాడు. కొడుకుని కాపాడుకోటానికి తల్లి మామగారి చేతిలో దెబ్బలు కూడా తింది. బూతులు తిట్టినా, రంకులు కట్టినా ఆమె నోరెత్త లేదు. చక్రానికి మూడో ఏడు నడుస్తుం

డగా ఆమె నూతిలో పడి చనిపోయింది. కొడుకు అనుభవించే చిత్రహింస ఎదుర్కోలేక, సమర్థించుకొచ్చే పుట్టింటి దిక్కు లేక, వేరే పంచుకుపోవటానికి తగినంత ఆస్తి లేక, ఆమె ప్రాణాలు తీసుకుందని కొందరు అనుకున్నారు. ఏ అర్ధరాత్రో మామగారు మీదపడితే యీ అఘాయిత్యం చేసిందని కొంత మంది చెవులు కొరుక్కున్నారు.

కోడలు పోయాక మనవడిని కాపాడటానికి పుల్లమ్మ పడిన అగచాట్లు అన్నీ యిన్నీ కావు. ముగ్గురాడ పిల్లల్లోనూ మధ్యదాన్ని మరిడమ్మ ఎత్తుకుపోయింది. మిగిలిన యిద్దరాడ పిల్లల్లోనూ ఆ ఒక్క మగ నలుసుతోనూ మతి సరిగ్గా వుండని భర్తతోనూ ఆ ముసలమ్మ ఎలా నెట్టుకురావాలో బోధపడక అతలాకుతలమయిపోయింది. అలాంటి పరిస్థితుల్లో చంటిరెంపల్లి పెద్ద కరణం పూర్వ సంబంధాల దృష్ట్యా శంకర్రావుని చేరదీసి గుమాస్తాగా ఉంచుకున్నాడు.

చక్రం వంటిమీద నలిగిన పలుపు తాళ్ళకీ విరిగిన కర్రపేళ్ళకీ లెక్కలేదు. ఓమారు అతన్ని నిలువునా ఎత్తి గోడకు విసిరికొడితే తల రెండుగా విడిపోయింది. ఆదరాబాదరా బండిమీద వేసి, పట్నం ఆస్పత్రిలో చేర్పి, పదిహేను కుట్లు వేయించి నెల రోజులకు పైగా సేవలు చేస్తేనేగాని అయిందికాదు. కిరసనాయిలు దీపంముందు కూర్చుని పలకా పుల్లా పట్టుకునే నిద్రపోయేవాడు. తిరిగి తిరిగి వచ్చిన శంకరం, వాడిని చూస్తేనే చావ బాదేవాడు. గుంట ఓనమాలు దిద్దించితే వేలు వుండుపడిపోయిందేగాని చక్రానికి అ ఆలు రాలేదు. చదువు రావటంలేదన్న నెపంతో శంకర్రావు కొట్టని రోజు దాదాపు ఉండేది కాదు. చివరికి పద్నాలుగో ఏట ఓ రోజు—లాం తల పగలగొడితేస్తానంటూ, పచ్చడి బండ తీసుకుని లేచాడు చక్రం. ఆ పచ్చడి బండ లాక్కుందుకు కుస్తీపట్టి ఓడిపోయిన శంకర్రావు వయసుకు మించిన

## డెడ్ ఈజీ!



బొగ్గు గనుల గురించి పాఠం పూర్తిచేసిన మాష్టారు ప్రశ్నలెయ్యటం మొదలెట్టాడు.

"బొగ్గు గనులు ఎక్కడ దొరుకుతాయి" అన్నాడు.

"చాలా డెడ్ ఈజీ సార్. నన్ను చెప్పమంటారా?" ఉత్సాహంగా అన్నాడు మోహన్.

"అసలు డెడ్ ఈజీ అంటే అర్థం ఏమిటో చెప్పు" అడిగాడు మాష్టారు.

"చావటం చాలా తేలిక సార్" ఠక్కున అన్నాడు మోహన్.

—వి. రాము ([illegible])

శరీరంతో జబారుగా వున్న మనవడి ఉగ్రరూపానికి గజగజా వణికాడు. ఆ తర్వాత ఏనాడూ చక్రాన్ని కొట్టటానికి అతని చేయి లేవలేదు. తిడితే చక్రం పట్టించుకొనేవాడు కాదు. ఎవ్వరితోనూ దేనికీ సాధారణంగా పోట్లాటకు దిగేవాడు కాదు మాటలే ఆడేవాడు కాదు.

కరణంగారి యింట్లో చిన్న అట్టు ముక్కకో, కాస్తంత చద్దన్నానికో ఆశపడి ఎత్తిన కావిడి దించకుండా గాబులూ గోలేలూ చెరువు నీటితో నింపేవాడు పనసకాయ కూర దొరుకుతుందంటే మైళ్ళకు మైళ్ళు పోయి కాయలు మోసుకొచ్చేవాడు. తిండి కోసం ఎంత పనయినా చేయటానికి తయారయే మనవడి పనులు శంకర్రావుకి నచ్చేవి కావు. పదినా గట్టిగా చెబితే, ఎవరయినా కరణంగారి దగ్గరకి ఈ కబురు మోస్తారేమోనని లోపల్లోపల చచ్చేంత భయం. పెళ్ళాందగ్గర సణిగేవాడు. ఆవిడకు చక్రం లొంగేవాడు కాదు.

అలాంటి స్థితిలో చక్రం చదువు గుణింతాలూ నాలుగో ఎక్కమూ దాటలేదు. వాణ్ణి ఏం పనిలో పెట్టాలి? ఏం దారి? అని శంకర్రావుకి ఒకటే బెంగ. ఇల్లయినా వుంటుందీ, తిన్నా తినకపోయినా తనదీ అన్న జాగాలో కడతేరిపోతే అదే పదివేలు—అన్న ఆశ కూడా శంకర్రావుకి తీరకుండానే పోయింది. అయిదేళ్ళక్రితం పుల్లమ్మకి చచ్చేంత జబ్బుచేసింది. ఇల్లు తాకట్టు పెట్టాల్సొచ్చింది పెద్ద కరణమే ఆ పుణ్యం కట్టుకుంటే, విశ్వాసంగా పనిచేస్తున్నందుకు చూసీ చూడనట్టు ఊరుకుంటూ వున్న ఆశ పెకిగా శంకర్రావు కాళ్ళావేళ్ళా పడాడు. స్నేహితుడికీ సేవకుడికీ అప్పు యివ్వటంలో మప్పేమిటో ముందే బేరీజు వేసుకున్న కరణం కొరుకుడు పడలేదు. చివరికి తప్పదన్నట్టు, ఎవడిచేతో తాకట్టు పట్టించాడు మూడేళ్ళ అవుసరికి కాగితం తిరగ రాయించుకుంటూ వస్తున్న ఆ పెద్దమనిషి "నీ దగ్గర బొంగూ భోషాణం ఏమీ లేవూ. కక్కితే అణా పైసల్తో కక్కు! లేకపోతే యిల్లొదిలేసెయ్" అనేశాడు. కరణం కలగజేసుకుంటే. "నువ్ వూరుకో! నేను మళ్ళీ నోరెత్తను" అన్నాడు దాంతో కరణం ముఖం తప్పించేశాడు

ఆ వూళ్ళోనే పూర్వీకులు కట్టించిన ధర్మసత్రంలోకి మకాం మార్చవలసి వచ్చింది. ఆ రోజు శంకర్రావు వలవలా ఏడ్చాడు. సత్రం వెనకభాగంలో దడి గట్టుకునీ గోడపెట్టుకునీ కాలక్షేపం చేస్తుంటే ముందువైపు జులాయిగా తిరిగే చక్రకాదు పేకాటలాడేవాడు. గదిలో ఉండే ట్రంకు బజారులోకి చేరింది. కట్నంకోసం అత్తారు వరిపించేసిన పెద్దమనుషులు ఎక్కడికి వెళ్ళిందో తెలీదుగానీ అత్తారింటికి మాత్రం వెళ్ళలేదు. దెబ్బమీద దెబ్బగా శంకరానికి ఆయాసం జబ్బు హెచ్చయింది.

పూర్వం నుంచీ ఆ కుటుంబంపట్ల ఓ వినయమయిన గౌరవభావంగల షావుకారొకతను వూళ్ళో టూరింగ్ టాకీస్ వేసాడు "అందులో ఏదో పనిచేస్తారు!

మన నాడిగారిని పంపించండం"టూ స్వయంగా కబురు పంపాడు. నెలకీ అరవయ్యో డబ్బయ్యో యిచ్చేవారు.... కాస్తంత బాధ్యతా వెంటబడుతుంది. క్రమంగా కారే ఉద్యోగమవుతాడూ- అన్న ఆలోచనలో శంకర్రావు సంతోషంగా ఒప్పుకున్నాడు. డబ్బులివ్వకుండా సినిమా చూడొచ్చన్న సరదాలో చక్రం కూడా ముందుకొచ్చాడు

ముసలి షావుకారు ఉన్నంతకాలం గేటు దగ్గరుండి టిక్కెట్లు చించడం తప్ప చక్రం మరోపనిలోకి వెళ్ళలేదు వెళ్తానని చక్రం అనాలేదు. వాళ్ళు పంపా లేదు. అతన్తోపాటే చేరిన మరో కుర్రాడు ప్రొజెక్టరు దగ్గర చేరి ఆపరేటింగ్ అంతా నేర్చుకుని ఏడాది తిరక్కుండానే బయటకిపోయాడు.

శంకర్రావు లెక్కేసుకున్నట్టు ఎవ్వరూ అరవయ్యా యివ్వలేదు పాతికో ముప్పయ్యో చేతిలో పెట్టేవారు. చక్రం మాంచి తిండి పుష్టిగల మనిషి. ఆకలి ఉన్నా లేకపోయినా తినేది కంచెడూ ఉండేదేగాని కంచం ముందునుంచి లేచే వాడు కాదు. "నువ్వు తెచ్చుకున్నది నీ తిండికే చాలటంలేదురా పనికి మాలిన వెధవా!" అంటూ తిట్టిపోసేవాడు శంకర్రావు.

ముసలి షావుకారుపోయాడు చుట్టుపక్కల ఊళ్ళలో మరో మూడు హాల్సు లేచాయి. టాక్సు పెరిగింది. సినిమాల కోసం పోటీ పెరగటంతో అద్దె పెరిగింది. దానాదీనా ఆదాయం తగ్గింది ఊళ్ళో యించుమించుగా పెద్ద రైతులందరికీ వాడాపు 'ఫ్రీ'లే! నాలుగూళ్ళ వాళ్ళు ఇడిసినంత కాలం కుర్చీ క్లాసంతా 'ఫ్రీ' అయినా అనేదికాదు. రైతులు సంవత్సరాంతాన అంతోయింతో ధాన్యం కొలిచే వారు. రాస్త కటకటగా ఉండటంతో షావుకార్లు 'ఫ్రీ'లు తగ్గించేసారు ముఖస్తంగా చెప్పలేక గేట్ కీపర్ల చేత చెప్పించే వారు. అలా చెప్పించటం రైతులకి అవమానకరంగా అనిపించేది. 'యీ ముసలి షావుకార్లు బలిసిపోయార్రా!' అనుకున్నారు కొంతమంది. గొడవలు

---

## నడవలేని నత్తనడక



'ఏమిట్రా ఆ నత్తనడక' అనే నానుడి మన కందరకూ తెలిసిందే! అయితే అసలు నత్త ఎంత వేగంగా నడుస్తుందో మీకు తెలుసా! నత్త ఎంత కష్టపడి నడిచినా (లేక పరుగెత్తినా) గంటకు 5 3 మీటర్లకంటే ఎక్కువ దూరం వెళ్ళలేదు. అంటే నిజం చెప్పాలంటే .... మనం నత్తలాగా నడవలేమన్నమాట! అందువల్ల పెద్దలూ....మీ నానుడిని 'విత్ డ్రా' చేసుకోవాలేమో ఆలోచించి చూడండి మరి!

- [illegible]

---

మొదలయాయి. పొలాల్లోకి బండిబాట చిన్నకుంటానూ నీటివంతు యివ్వకుండానూ షావుకార్లని అల్లరిపెట్టేరు. దాంతో షావుకారు భయపడిపోయారు. హాలు అమ్మేద్దామా—అన్న మీమాంసంలో పడ్డారు. బాగా ఆలోచించి. ఆ గ్రామంలో ఎక్కువ సంఖ్యాబలం గల ఓ కులంలో యిప్పుడిప్పుడే పయికొస్తున్న ఓ చోటానాయకుడికి హాల్లో వాటా యిచ్చారు.

ఆ నాయకుడి పేరు సన్యాసినాయుడు.

సన్యాసినాయుడి బృందం హాలు ముందు కుర్చీలు వేసుకుని పెద్ద ఎత్తున కేకలువేస్తూ హడావుడి చేస్తుండేది షావుకార్ల హయాంలో ఆ అన్నదమ్ముల్లో ఒకడు ప్రొజెక్టరు దగ్గర సాయపడితే మరోడు బుకింగ్ దగ్గర. యింకోడు హాల్లోనూ చూసుకొనేవారు నాయుడి హయాంలో ఆ అలవాటు మారింది. షావుకార్లు ఆశించినట్టు ఫ్రీలు తగ్గాయి అయితే పనివాళ్ళ మీద బాధ్యతా, పనీ పెరిగాయి

దాంతో చక్రం పద్ధతిలో కూడా మార్పు వచ్చింది

అయినా అయిదున్నరకు హాల్లోకి వచ్చిన మనిషి, యింటర్వెల్ కి ఆట పూర్తవటానికి, మధ్య యింటికిపోయి వచ్చేవాడు. ఆ పద్ధతి మారింది. రాత్రి ఆట పూర్తయేదాకా ఉండిపోవాల్సి వచ్చేది శంకర్రావు తిరిగి తిరిగి యిల్లు చేరేసరికి ఎనిమిది అయిపోయేది. సాధారణంగా అతను వచ్చాకే పుల్లమ్మ కొట్టునుంచి బియ్యం తెప్పించగలిగేది. హాలుకి వెళ్ళేముందు చక్రానికి తిండి అమిరేదికాదు. సన్యాసినాయుడు మధ్యలో వదిలేవాడుకాదు ఏ ఇరుగుపొరుగు కుర్రాడయినా పుల్లమ్మ మాట వింటేనే చక్రానికి వేళకి కేరేజీ వెళ్ళేది లేకపోతే అర్ధరాత్రే భోజనం.

అది యిలా ఉండగా—

సన్యాసినాయుడు బృందానికి చుట్టలూ సిగరెట్లూ కాఫీ టీలూ కావల్సి వచ్చేవి. వాళ్ళ ఊసుపోకకీ ఆటలు పట్టించటానికీ ఏదో ఓ అవలంబన అవసరపడేది. ఏపుగా ఎదిగిన 'గేటు సంతులు' చక్రం ఆడవాళ్ళవేపు చూస్తే వీరు వాళ్ళ కబుర్లలో దొరికేది. సన్యాసినాయుడి మేనల్లుడు స్కూలు ఫైనలు దాకా చదివాడు. శృంగార పత్రికలు చదివేపాటి జ్ఞానం అతనికి అబ్బింది. అది పట్నం చదువు కావటంవల్ల ఆడవాళ్ళతో నేరుగా 'డీల్' చేసే ధైర్యం కోల్పోయాడు. ఫలితంగా నోటి తీమ్మిరి అధికమయింది శృంగారం గురించి మాట్లాడ్డం మాట్లాడించటం అతని అభిరుచి అయింది. ఆ బృందంలో సన్యాసినాయుడు రాజయితే మేనల్లుడు కూర్మానాయుడు యువరాజు

ఆ ఊళ్ళో ఓ మాణిక్యమ్మ ఉంది. ఆమె వయసు మళ్ళినవాడవదిన ఆమెనూ చక్రాన్నీ కలిపి 'రిఫర్' చేస్తూ ఆనందించటం ఆ బృందానికి పరిపాటి. ఆ విధంగా వాళ్ళకు చక్రం ఓ వినోద వస్తువు అయాడు.

పావలా డబ్బులు పందెం కాసి రెండ్రోజులుగా మురిగిపోయిన ఓ

పిభయంగా వెల్ని చక్రం చేత తినిపించారు. వాంతులూ విరోచనాల్లో తీసుకుంటే షైలరు పత్రియ్యాలి యింజక్షను పొడి పించారు. సినిమాకు వచ్చిన ఓ పౌరు గూరు అతనాన్ని చూపించి అర్ధ రూపాయ పందెం వేసి మీద పడ మన్నారు. ఆమె మొగుడు కర్రదీసుకుని వెంటబడితే మధ్యస్థులుగా నిలబడి నాలుగు తిట్లు తిట్టినట్టే తిట్టి రక్షించారు. వేడి వేడి టీ గిన్నె నెత్తి మీద పెట్టుకొని నడవటం పందెంకట్టి నడుస్తుంటే నవ్వించారు. గిన్నె తిరగబడి ఒళ్ళు కాల్తే ఆయింట్‌మెంట్ కొనిచ్చారు.

యిలా ఆటలు పట్టించటం ఊళ్ళో కొందరు పెద్దలకి నచ్చలేదు. మాటలో మాటగా సన్యాసినాయుడితో ఓ రైతు అన్నాడు.

"ఎంత లేనోడయినా బామ్మడురా అబ్బాయ్"

"అయితే ఏటంట?"

"ఏం లేదు! వయసుకులుకా జాతు కులుకా అన్నారు. పెసిడెంటవుతానని బుజాలెగరేత్తన్నావు! నలుగురికి సెప్పాల్సినోడివి ఒకడి సేత అనిపించుకోరాదు. యీ యవ్వారం కరణం సెవిన పడలేదు. పడితేనా....!" అంటూ ఆగాడా రైతు.

"పడుద్ది! ఏం తలదీసి మొలేత్తాడా?"

ఆ రైతు మారుమాట్లాడకుండా వెళ్ళిపోయాడు. సన్యాసినాయుడికి చక్రం బ్రాహ్మణుడన్న పాత విషయం కొత్తగా వినపడింది.

అప్పట్నుంచీ చక్రం పని మరింత పెరిగింది. గేటుదగ్గరుండటం.... టీలు మొయ్యటం.... ఎక్స్‌ట్రా కుర్చీలు వెయ్యటం వంటి పనులతోబాటు యింజను దగ్గర సామాన్లందించటం, బెల్టు వెయ్యటం, హేండిల్ వెయ్యటం.... వంటివి తోడయ్యాయి.

గతరాత్రి చక్రానికి కేరేజీ అందలేదు. చెడిపోయిన యింజను సరయా



## చెల్లెళ్ళ గిరాకీ

వంశపారంపర్యం అనేది ప్రతి వృత్తిలోనూ ఉంటుందేమో. తమ అక్కలందరూ తెరలమీద మహా జోరుగా కనిపించేస్తుంటే తామేం తక్కువ తిన్నామా అని సరిత చెల్లెలు 'విజయ', శ్రీదేవి చెల్లెలు 'శ్రీలత', అంబిక చెల్లెలు 'రాధ', సుమలత చెల్లెలు 'రోహిణి' అక్కలని అనుసరిస్తున్నారట. వీరంతా రాబోయే చిత్రాల్లో కాబోయే హీరోయినుగా బుక్కవ్వబోతున్నారుట....

— ఎస్. రావు

దాకా సన్యాసినాయుడు వదల్లేదు తెల్లార గట్ల నాలుగ్గంటలకి యిల్లు చేరిన చక్రం భోం చేస్తూ మామ్మతో—రేపట్నుంచి పన్లోకి వెళ్ళనన్నాడు ఆవిడ అప్పటికి దానిమీద రొక్కించలేదు.

దానాదీనా ఆ రోజు చక్రం పనిలోకి వెళ్ళలేదు

* * *

"డబ్బులు యిచ్చేవాడు పనిచేయించు కోక వూరుకోబెడతాట్రా పనికిమాలిన వెధవా!" అంటూ ముగించాడు శంకర్రావు

చక్రం నోరు విడింది. మరో పెంకు ముక్క యింటి పెంకులమీద దొర్లింది

"వెళ్ళను

"వెళ్ళవురా! ఎందుకు వెళ్ళావు....! పట్టి దోలినట్టుగా నన్ను తోలడానికి నీకు చెల్లిందిరా...." పళ్ళు కొరుకుతూ అన్నాడు.

ముసలమ్మ సమయానికి వచ్చింది.

"వాడే వెళ్తాడు! నేను చెప్తాను. మీరు నడవండి! శాంతా! కాళ్ళు కడుక్కోటానికి నీళ్ళియ్యవే!"

"నా పొగ జూసారే యీ వెధవ ఏకంగా వదుల్తాడు...." అంటూ కాలు జాడించి జావలో 'అమ్మా' అంటూ ముందుకు నడిచాడు శంకర్రావు

"కరణంగారితో చెప్పిస్తాను భోజనానికి రేపట్నుంచి వదుల్తారులే! నాయనా! పని మానక యీ వేళ్ళకి వెళ్ళరా.... చక్రం!" అంటూ సత్తు కంచంలో అన్నం పెట్టి తింటూన్నంత సేపూ మనవడిని ప్రతిమలాడుతూనే ఉంది పుల్లమ్మ

మంచంమీద పడుకుని ముసిలాయన మనవరాలుచేత కొబ్బరిన్నానె రాయించు కుంటున్నాడు

ముసలమ్మ పోయిన కొడుకునీ కోడల్నీ గుర్తు చేస్తూ రాబోయే జీవితం పట్ల ఆశలు కలిగిస్తూ మాట్లాడుతూనే ఉంది. చక్రం భోంచేసి కూర్చున్నాడు. చివరికి ముసలమ్మ పాకం గారెలు చేసి పెడతానంది.

చక్రం మామ్మవేపు చూస్తూ ఉండి పోయాడు

"నిజంగానే చేస్తావ్రా నాయనా! ఒట్టు!" అంటూ ఒటు వేసింది చక్రం నెమ్మదిగా కదిలి బయటకు వెళ్ళాడు. వాడు అలా బయటకు వెళ్ళగానే చీర నోటో గుక్కుకొని కాస్సేపటిదాకా ఆమె వెక్కిళ్ళతోనే ఉండిపోయింది.

* * *

సన్యాసినాయుడు చక్రాన్ని పెడుతూ ఆ నోటా ఆ నోటా పెద్ద కరణం చెవికి చేరింది అతన్తో చెప్పిన పెద్ద మనిషి 'కరణంగారూ' 'చక్రంగారూ' స్వయానా తాతమనవలే అన్నంత యిదిగా వాపోతూ చెప్పాడు.

అంత యిదిగా వాపోయే మనిషి ముందు...."నాకేం సంబంధం లేదు పొమ్మ"ని చెప్పేపాటి మెలకువ కర్ణానికి సమయానికి లేకపోయింది. పొగరు మోతు మనిషే అయినా అతను భయ పడాల్సినంత పొగరుమోతుతనం సన్యాసి నాయుడు ఏనాడూ ప్రదర్శించలేదు.

దానా దీనా కర్ణం అన్నాడు.

"అయితే నాయుడు వేళ్ళాను తున్నాడన్నమాట!"

ఆ మాట కొన్ని చిలవలసీ మరి కొన్ని పలవలసీ పేర్చుకుని సన్యాసి నాయుడికి చేరేసరికి—

"అయితే ఆ నాయుడు యింత బరి తెగించాడా! వెళ్ళి చెప్పు! యీ కర్ణం అల్లా టప్పాయి కాదు. తూమాడకర్ణం! చచ్చయినా సాధించేరకం...."

కర్ణం చచ్చి ఏమిటి ఎలా సాధిస్తాడో చూదామన్న ఉత్సుకత కలిగినా, అందు కోసం ఓ మనిషిని చంపేపాటి సరదా అవసరమూ నాయుడికి కలగలేదు.

అతనావిషయం ఆలోచిస్తూండగా—

"సచ్చాక సరే! యీ గేటుపంతులు గార్ని పట్టుకుని నాలుగు తంతే ఏం జేస్తాడంట?" అన్నాడు హూగ్గా నాయుడు.


"గు.... నోరూ మూసుకుంటాడు."

"మన పెద్దోళ్ళున్నారుగదా! ఆళ్ళ దగ్గర ఏడుసుకుంటాడు"

ఆ సంభాషణ కళ్ళు మూసుకుని వింటూన్న సన్యాసినాయుడు కళ్ళు తెరవ కుండానే—

"నోరూ వాయీ లేనోడిని యీడి స్తంతే యేటుందిరా! ఆయన యేం జూసుకుని యీణ్ణి తనోడని నెత్తికెత్తు కుంటున్నాడో.... దానికి గొట్టాల అసల్దెబ్బ...."

మరికొంత సంభాషణ గడిచేసరికి అతని మనసులో ఊహ వాళ్ళ తలల్లోకి వెళ్ళింది. రకరకాల అభిప్రాయాలు వచ్చాయి [illegible] చక్రం చేత దప్పు



కొట్టిస్తూ సినిమా అడ్వర్టయిజ్‌మెంటు వెనకాల తిప్పాలనీ.... వాల్ పోస్టర్లు అంటిపించాలనీ తీర్మానించబడింది ఈ విషయం ముందే కర్ణానికి తెలిసేలా చేయటానికి కూడా నిర్ణయించబడింది.

* * *

"బ్రాహ్మడిచేత యిలాంటి పని చేయిస్తావా షాహుకారూ!" కర్ణం షావుకారుని పిలిపించి మరీ అడిగాడు. రెండు పొట్టేళ్ళమధ్య చిక్కుకున్నట్టయింది అతని పరిస్థితి.

"—మంచికో చెడ్డకో.... వాడికో దారి చూపించావు! బావుంది. యీరోజు నువ్వు చేయించబోయే పనుంది చూసావా.... అది నీకేగాదు.... నీ వంశానికే గాదు.... యీ వూరు మొత్తానికే మాయనిమచ్చ. నీ కుటుంబానికే శాపం. బాగా ఆలోచించు!"

"చిత్రం! నేనేం చేయగలను కర్ణంగారూ! ఆయన సంగతి తమరికి తెలవంది కాదు. యీ హాలో నాకేపాటి వాటా వుందో ఆయనకీ అంతే వుంది. గట్టిగా వద్దని చెపితే ఆయనా ఎంత మాటయినా విసరగలడు!"

"అంతేనంటావా షాహుకారూ?"

"ఎంత మాట కర్ణంగారూ! నేను చెయ్యగలదంతా చేస్తాను. ఎంతదూరం చెప్పగలనో అంత దూరమూ చెపుతాను.... యిహ నాకు శలవిప్పిస్తే...." అంటూ నసిగాడు.

ఆ సంభాషణంతా శంకర్రావు సమక్షంలోనే జరిగింది. షావుకారు వెళ్ళిపోయాక పెద్దకర్ణం అతనివయిపు తిరిగాడు. అందరూ తమచో ఉన్నత కులమని అనుకుంటున్నారు. అలాగే ఆ ఉన్నత కులానికి దెబ్బ తగలకుండా కాచుకోటం కూడా తన విధి అంటున్నారు. అలా భావిస్తూ తనని నమ్ముతున్నారు. వాళ్ళ నమ్మకాన్ని వమ్ముజేసి, తద్వారా తన పేరు పాడుచేసుకోటం అతనికి యిష్టం లేకపోయింది అందుకు ఏం చేయాలో బోధపడలేదు. ఎలా తప్పించుకోవాలో తోచలేదు. తన్నుకొని తన్నుకొని శంకర్రావుమీద విరుచుకుపడ్డాడు.

"—ఆ పాటి జీతం వచ్చే పనే చూపించలేకపోదునా!" అన్నాడు.

ఎవడెంత పనిచేయగలడో అంచనా గట్టే నువ్వు నీ జీవితంలో కూలిపని కూడా యివ్వవు—అన్న జవాబు శంకర్రావు యివ్వలేకపోయాడు.

"నాకు మాత్రం బాధగా లేదా అన్నగారూ! వాడి రాత అలా ఉందనే ఏడుస్తున్నాను.... మించిందేముంది? మానిపించేద్దాం!"

* * *

చక్రం సినిమాహాలు వదిలి మూడు వారాలయింది.

పంటలు భూమ్మీద ఉండే రోజులు. రైతులదగ్గర డబ్బులు ఆడని నెలలు. కర్ణాల దగ్గరకీ కోర్టు పక్షుల దగ్గరికీ పరుగెత్తి నాలుగు రాళ్లు కదపలేని దినాలు. పెద్దకర్ణం యిచ్చే జీతం తప్ప శంకర్రావుకి పైసా పైరాబడిలేదు అన్ని బ్రాహ్మణలోగిళ్ళతోనూ బదులు తెచ్చిన బియ్యం తీర్చలేక పుల్లమ్మకి మొహం

చెల్లటంలేదు. మూనే సేనాటికి చక్రానికి నలభై అయిదు యిచ్చేవాడు. దాన్ని సరాసరి తీసుకువెళ్ళి బియ్యం కొట్టుకి కట్టేస్తే శంకర్రావుకి కాస్త వెసులుబాటుగా ఉండేది. యిప్పుడు అక్కడ కూడా పని జరగటంలేదు

చక్రంకి సమయానికి అన్నం అమరాలి. ఏ వగ్రాకులోపడి మామ్మ వండి పడేస్తే ఆవురావురుమంటూ ఉంతంత ముద్దలు చేసుకుని తినేవాడు.

'నాబాక్రం వెధవ: పనికి మాలిన వెధవ: అడెడు బియ్యాం పుట్టించలేని వెధవ అడ్డగాడిదలా తిరిగొచ్చి.... పందిలా బొక్కుతున్నాడు" అంటూ శంకర్రావు పడతిట్టేవాడు ఎంత తిట్టినా మాట్లాడని చక్రం కడుపు నిండకపోతే సత్తుకంచాన్ని వీధిలో పడేలా విసిరేసేవాడు

నాలుగు రోజులుగా శంకర్రావు మంచం దిగటంలేదు ఆయాసం హెచ్చుగా ఉంది. నాలుగురోజుల క్రితం పల్లమ్మవెళ్ళి ప్రాధేయపడితే కర్ణం పదిరూపాయలు చేతిలోపెట్టాడు. అవ్వీ శనగపప్పులా చెల్లిపోయాయి. ఇంత కష్టు పొడుస్తున్న టైలరు సత్తెయ్యకే మూడురూపాయలు యిచ్చింది పుల్లమ్మ.


ఆ యింట్లో రెండురోజులుగా వంట లేదు చక్రం సరిగ్గా భో జ నం వేళకి వస్తాడు వంటింట్లోకి వెళ్తాడు. పొయ్యినీ గిన్నెలనీ చూస్తాడు. బయటకివచ్చి ముందువాలో కర్రస్తంభానికి జారబడి రెండుచేతులు వెనక్కి విరుచుకుని జారబడి ఒ కాలుపైకి పెట్టి నిలబడతాడు దగ్గుతున్న తాతవయిపు చూస్తాడు. పేళ్ళిర్భుమనే చెల్లెలి వయిపు చూస్తాడు. వినుగొచ్చేదాకా నిలబడి బయటకు వెళ్ళిపోతాడు.

తనకీ మనవరాలికీ లేకపోయినా.. కడుపునిండా అన్నంతినే బిడ్డకు పెట్టేదు అన్నమయినా పెటుకోనందుకు కొట్టుకుపోయేవి ఆ తల్లిమనసు

శరీరంమీద జరిగిన హింసవల్లో హృదయమే లేకపోవటం వల్లనో.· ఒక్క కన్నీటి చుక్కకూడా చక్రం కళ్ళలో నిలిచేదికాదు. సమాజంలోని ఆర్థిక వ్యత్యాసాలకూ.. మూఢ నమ్మ

---

## అగిపుల్ల ముగింపు



రచయిత్రి అయిన సుబ్బలక్ష్మి తన నవలను ఎలా ముగించాలో తికమక పడుతూ "నేను వ్రాస్తున్న నవలను ఎలా ముగించాలో అర్థం కావడంలేదండీ" అంది భర్తతో.

అసలే మండిపోతున్న భర్త వీర్రాజు "అగిపుల్లతో" అన్నాడు కోపంగా.

-ఆర్ ఉషారాణి (మ్యాకిపల్లి)

---

ఎంగా సంభేదాలకూ, ఆహుతయి పోయిన చక్రం ఓ బందరాలిలా ముగిలిపోయాడు

* * *

రాత్రి రెండున్నర దాటింది.

ఖళ్ళు ఖళ్ళుమని దగ్గుతున్నాడు తాత. ఆకలితో పేగులు ఉండలు చుట్టుకు పోతున్నాయి. వెల్లకిలా పడుకున్నాడు బోర్లాపడుకున్నాడు. ముడుచుకు మూడంకె వేసాడు.... నిద్ర పట్టటంలేదు ముసిలాడి పీకనొక్కి ఆ దగ్గు ఆపేస్తే తప్ప నిద్రపట్టదేమో! చక్రం అటూ ఇటూ దొర్లుతున్నాడు.

ఎల్లమ్మకూ నిద్రలేదు. కాంత అదమరిచి నిద్రపోతుంది.

తలుపులు చప్పుడుకు అటు తిరిగింది ఎల్లమ్మ. మనవడు బయటకు పోతున్నాడు. అర్ధరాత్రివేళ ఎక్కడికి ? దిగ్గుమన్నాయి ఆమె గుండెలు.

"ఒరేయ్ చక్రం! నాయనా! ఆగరా!" ఎక్కడలేని ఓపికా తెచ్చుకుని గొంతు పెంచటానికి యత్నిస్తూ లేచింది.

"పోనియ్‌లే.. పనికిమాలిన్లంజ కొడుకుని..! ఎక్కడికి పోతాడూ ?"

'ముసిలాడి' మాటలు చెవుల్లో దూరాయి ఉద్రేకంతో పిడికిళ్ళు బిగుసుకున్నాయి. కాళ్లు ఆగాయి. అంతలోనే రెట్టించిన వేగంతో ముందుకుకదిలాయి.

వీధులు ఖాళీగా ఉన్నాయి.

ఊరకుక్కలు ఏడుస్తున్నాయి.

వెలవెలబోతున్న వెన్నెల్లో చావబోతున్న రోగిలాఉంది ఊరు.

రెండోఆట అయ్యాక సన్యాసి నాయుడూ, కూర్మానాయుడు మందు సేవలో పడ్డారు. హాలుముందు కుర్చీలు వేసుకుని కూర్చున్నారు. కావలావాడిని కన్నమ్మకోసం తరిమారు. అప్పటికే రెండోరౌండు ముగిసింది. వాళ్ళమధ్య చర్చరసవత్తరంగా సాగుతోంది.

"ఎంతడబ్బున్నా కొన్ని కొన్ని పన్లు చెయ్యలేం" కూర్మానాయుడు.

దానిమీద ఓ థీరీలాగాడా సన్యాసి నాయుడు.

"చేయించుకునే నాయాలకి తెలివుండాలేగాని ఏ పనయినా తక్కువ డబ్బిచ్చి చేయించుకుంటాడు. చేసే నాయాల బుర్ర పెద్దదయితే ఎక్కువ డబ్బుచ్చుకు చేస్తాడు. అందువల్ల ఏ పనికయినా కావల్సింది డబ్బా తెలివీ."

వాళ్ళిద్దరూ ఆ విషయంమీద సీరియస్ అవుతుండగా-

"ఆదెవడంటావ్. గేటుకాడ ?" కూర్మానాయుడు కళ్ళెత్తాడు.

ఆగి-"గేటు పంతుల్లాగున్నాడు మావా!"

"ఆడే!.. పిలువే.. పిలువ్! కన్నమొచ్చేదాకా కాలచ్చేపం జేస్తాడు!"

"యిలారారా! పంతులూ" చప్పట్లు కొట్టి పిలిచాడు.

చక్రంవచ్చి ఎదురుగానించున్నాడు.

"సుక్కేత్తావేటి పంతులూ.. ?"

"వద్దు" అంటూనే నాయుడి చేతిలో గ్లాసు లాక్కున్నాడు చక్రం.

"ఎయ్! ఎయ్!" చిన్నగా అరిచాడు కూర్మా

పెరిగేతాగేది! కడుపును నింపేది: అంతే! అంతే!

ఓ గుక్కలో గ్లాసు ఖాళీ అయింది. నిప్పుల ప్రవాహం గొంతులో ప్రవహించింది. మళ్ళీ గ్లాసుపట్టాడు.

"కక్కుర్తాడేమో మావాఁ!"

"యింతకీ మొదటిసారేటి?"

చక్రం రెండో గ్లాసు ఖాళీచేసి తిండి మీద పడ్డాడు.

"పంతులుపట్టు పెద్దదే.. యేయ్! యేయ్!" చక్రం ఖాళీప్లేట్లు తడుము తున్నాడు.

"ఏటిపంతులూ! ఎలాగుంది?"

"ముండగావాళ్ళుందా? ఎవ్వణ్ణయినా తన్నాలన్నుందా!"

"కుంచెడు బియ్యం అన్నం.. అన్నం. తినాలన్నుంది.." పకపకా నవ్వులు! ఖాళీ అవుతున్న సీసా! తూలుతున్న మాటలు!

"కుంచెడు బియ్యం యిత్తా! ఏం జేత్తావోఁ!"

"సొల్లు!.... రెండు కుంచాలు.... నాలుగో గ్లాసు పడుతూ అన్నాడు.

"మాంజూత్తుండగా మానిక్కాన్ని ....దిగులుకుంటావా?"

"కుమ్మేస్తాను....!"

"ఉప్పురి గుమ్మన్నతో ఫైట్ జేత్తావేటి?"

"బస్తీమే సవాల్! చిత్తుచిత్తు....! రమ్మనూ!"

"ఓడోదోడి! గట్టోడే పంతులు.... గ్లాసు పూర్తిచేసాడు కూర్మా.

"నీ కర్ణంతాత యెనకాతలేయెళ్ళి బుర్రపగలదొబ్బుతావేటి?" 'రా' యేలాగిస్తూ సన్యాసినాయుడు

"నాయుడూ! యియ్యేరా! బియ్యం యియ్! ఎవుర్ని పొడాలో సెప్పు పొడిసేత్తా! సరకూ అంతే సరికేత్తా....! సంపూ.... అంటే.... యహా!"

"అబ్బోరబ్బోసి! పులుగా అంను కుందిరా సిన్నోడికి...."

---

## ఎడారి వీరుడు?



'మార్టిన్' అనే ఇరవై ఏడేళ్ళ యువకుడు. 1980వ సంవత్సరం నవంబర్ 2న బయలుదేరి సహారా ఎడారి అంతా 50 రోజులపాటు తిరిగాడు. గంటకు పన్నెండు కిలోమీటర్ల వేగంతో పరిగెత్తుతూ.... ఈ యువకిశోరం సహారా ఎడారి మొత్తాన్ని చుట్టిముట్టేశాడు. సౌరశక్తిమీద పరిశోధనలు జరిపే మార్టిన్'కు ఉన్నట్లుండి ప్రపంచంలోని అతి పెద్ద ఎడారిని జయిద్దామన్న కోరిక పుట్టడంతో ఈ ఎడారి యాత్ర జరిగింది

- అన్వేషణ్

"యీడు.... యీడు .. పొగ్గం! పనికి మాలిన్నాయాల !"

"యీడేరా! యీడే సరుకుతాడు! బియ్యా.... రెండుకుంసాలూ !"

"అరే పంతులూ! అసలు.... సంచ దానికేంగావాల్రా...."

"రెండు కుంసాల .... బియ్యం గావాల్రా !"

"బియ్యంతో పొడుత్తావేట్రా ?"

"క.... త్తి.... య్యరా! క.... త్తి...."

"అలుడూ! యింటనావా.... పంతులు నవ్వాలు...."

"యింజనుగదిలో.... కత్తుండాల.... మావాఁ!"

"యెళ్లి సూడరా !"

"నువ్వేసూడెహే !" "నాకు లెగ లేనెహే !"

"ముగుమూ యెల్దారి.... పదండెహే!"

చక్రం కత్తి అందుకుంటూ అడిగాడు.... "బియ్యం".

"ఏటి యీడునిజెంగా .... పొడిసేత్తాడంటావా.... కొత్నాన్ని ?"

"యీడా....? ఏడిసాడు! పనికిమాలినాడు...."

"అరేయ్ నాయుడూ .... బియ్యం యిచ్చి సూడరా ..."

ముదముద్దగానే అయినా గట్టిగా అడిగాడు

"పటం పేసుకుంది మావా.... బియ్యం యిత్తేగాని వగ్గదులాగుంది".

"యీ రాత్రేళ్ళ బియ్యం.... ఎక్కడ్నుంచి....?"

"బియ్యం.... బియ్యం.... బియ్యం.... చక్రం" అరుస్తున్నాడు.

"ఒరేయ్ బాబూ! పదరా! మన రైసు మిల్లులోంచి పట్టుకెల్దువు గాని...."

"కన్నమ్మకు కపురు సెప్పటాని కెల్లిన ... ముసిల్నాకొడుకు వానిదుప్పట్లో. దూరిపోయాడంటావేటి? దారి మళ్ళ లేదు...." సన్యాసినాయుడు.

"బియ్యం.... బియ్యం...."

"సత్తి! యెదవగోల...."

జోగుతూ.... జోగును సిలదొక్కు కుంటూ.... మిల్లుకేసి కదిలారు రైసు మిల్లు తలుపులు తెరిచాడు నాయుడు. బియ్యం మూటనెత్తికెక్కించి. ముగ్గురూ బయటకు వచ్చారు.

"రేపాగోనె సంచీ పట్టుకొచ్చి.... రా.... పంతులూ !"

చేతిలోకత్తి! నెత్తిమీద మూట! తూలుతూ కాసుకుంటూ నడుస్తున్నాడు.

"కొంపదీసి ...., పొడిసేత్తాడంటా వేటి ?"

"యీడా....! ఆ కత్తితోటా....! పనికిమాలిన్నాయాల !"

వెనకనుంచి నాయుడినవ్వు చక్రం మెదడులో తూలుతోంది.

శంకర్రావు తిట్లు నరాల్లో కదులున్నాయి.

కర్ణం రూపం వాడి జ్ఞాపకంలో రక్తంలా ప్రవహిస్తోంది.

కాళ్ళు కాలవగట్టు వయిపు నడిచాయి.

పొద్దుటే పెద్దకర్ణం కాలకృత్యాల కోసం ఆ కాలవగట్టుకే వస్తుంటాడు. చక్రమూ అతనూ ఎదురుపడుతుంటారు. ఆ కాలవకీ పొలాలకీ మధ్యన మట్టి రోడ్డుంది. పొలాల్లోకి పశువులు వెళ్ళకుండా కంచెనాక పొదలున్నాయి. రోడ్డు వారనే కాపులేని ఓ పనస చెట్టు ఉంది.

తూలుతూవచ్చి ముళ్ళమీద పడ్డాడు చక్రం. కంపనులాగేసాడు. మూటను పనసచెట్టు మొదట్లో పెట్టాడు. దానిమీద కూర్చున్నాడు. నిద్రఆవరిస్తోంది. జోగుతున్నాడు. అంతలోనే ఎవరో తట్టిలేపుతున్నట్టు లేస్తున్నాడు.

చలిడిగంజి కోసం పొలంనుంచి పోతున్న పాలేరొకడు పలకరించి జవాబు రాకపోయేసరికి వెళ్ళిపోయాడు. సీటి కట్టుకోసం పొలంపోతున్న రైతులు పలకరించి ముందుకిపోయారు.

కొద్దిగా వెలుతురురేఖ వస్తోంది.

దూరంనుంచి వస్తున్న కర్ణం నోటిలో చుట్ట చక్రం కళ్ళల్లో కారం పెట్టినట్టయింది. కర్ణం క్రమంగా దగ్గరయాడు.

"ఏరా తాతా! అలా కూచున్నావ్...." నడుస్తూనే అడిగాడు.

"ఏం లేదండి!" లేవకుండా జవాబిచ్చాడు చక్రం.

కర్ణం దాటిపోయాడు.

ఒక్క ఉదుటులో లేచి నాలుగు అంగల్లో సమీపించి ఆ ఆరున్నరడుగుల మనిషిని వెనకనుంచి వాటేసుకున్నాడు చక్రం. ఆ మెడచుట్టూ అతని ఎడమచేతి దండ బలంగా బిగుసుకుంది. కుడిచేతిలోని కత్తి పైకిలేచింది. శరీరంలోని శక్తి మంతా ఆ పిడికిట్లోకి చేరుకుని విపరీత

---



రహస్యం.... రహస్యం....

తన పెళ్ళి విషయాన్ని అతి రహస్యంగా దాచిన సూపర్ స్టార్ రజనీకాంత్ తన చిన్న తనపు సెక్స్ రహస్యాన్ని ఇటీవలే బహిర్గతం చేశాడు. స్నేహితులంతా ఒకప్పుడు వ్యభిచారిణి దగ్గరికి వెళుతుంటే నేనూ వస్తానని వెంటబడేవాడట. "నాతోం వస్తే" అని వెంట తీసుకెళితే ఊరికే హంగామా చేసి వచ్చేసేవాడట. ఇంతకీ అప్పుడతని వయసెంతనుకున్నారు..? ఏడు సంవత్సరాలే!

—సీను రావు

మయిన వేగాన్ని శక్తిని సృష్టించింది. కత్తి దిగింది.

పనికి మాలినాణ్ణి! పనికిమాలిన వెధవను! పనికిమాలిన్లంజ కొడుకుని! పనికి .... మాలిన.... వెధవను! పనికి మా....లి....న....వె....ధవను ..కాదు! కాదు....కాదు....కాదు....''

జపం పూర్తయింది. పదకొండో వోటు పొడిచి పైకి వచ్చింది కత్తి. చేతిలో మనిషి దొర్లుకుంటూ కాలవలోకి పోయాడు. తిప్పితిప్పి విసిరేసిన కత్తి దూరంగాపోయింది.

కాలవలోకిదిగాడు చక్రం. నాలుగు మునుగులు మునిగాడు. కాళ్ళూ-చేతులూ కడుక్కున్నాడు. పైకివచ్చాడు. మూట నెత్తిమీద కెక్కింది. నీళ్లు ఓడుతున్న బట్టలతో ఊళ్ళోకి అడుగుపెట్టాడు తపు ఇసవయిపు కాళ్లుసాగిపోయాయి.

పాచిచేసిన పుల్లమ్మ మెట్లుకడుగుతోంది. ఓ పక్క ముగ్గుబుట్ట పట్టుకుని శాంత కళ్ళునులుముకుంటూ నించుంది. శంకర్రావు అరుగుమీద చతికిలపడి కూర్చుని ఉన్నాడు. కడగట్టిపోతున్న ప్రాణాలతో నోట్లో నీళ్ళుపోసుకుని పుక్కిలిస్తున్నాడు.

చక్రం వాకిట్లోకి అడుగుపెట్టాడు.

ఒక్కసారిగా ముగ్గురూ అతని వయిపు తిరిగారు.

ఏదో అందామని శంకర్రావు ఓపిక తెచ్చుకుని నోరు తెరిచేలోగానే చక్రం అతన్ని సమీపించాడు.

"ఒసేయ్ మామ్మా! యివిగో బియ్యం! అన్నంవండు! చెప్పరాతాతా యిప్పుడయినా .... నేను పనికిమాలిన వెధవనికానని''

—అంటూ ఆ గోనెమూటలోని బియ్యం తాత నెత్తిమీద పోసాడు చక్రం.

❋



డిజైన్: -కొరగసాల పద్మ (అమలాపురం)